ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 05 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 06

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం ఆయన పట్టణంలోని బాలికల ప్రభుత్వ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను, వంటగదిని, హాస్టల్ గదులను తనిఖీ చేసి మాట్లాడారు. సిబ్బంది ఎల్లవేళలా విద్యార్థులకు అందుబాటులో ఉండి మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

# కొత్త బడ్జెట్‌లో పేదలకు లక్షలాది ఇళ్లు



- రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు
- నల్లగొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బిసిని పక్కన పెట్టారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురుతిరగడం ఏమిటి?
- మిర్యాలగూడ ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





వివరాలు మెయిన్‌లో

## ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### ముప్పై ఏళ్ళ చరిత్ర తిరగరాస్తాం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ లోని 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని ఆలేరు లో ముప్పై ఏళ్ళ తరవాత కాంగ్రెస్ జండా ఎగురవేయాబోతున్నమన్నారు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య , మహిళా అభివృద్ధి సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి తో పాటుగా ఆలేరు పట్టణం లోని 1వ వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చింతల ఫణి సునీతా శ్రీనివాస్ రెడ్డి, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జూకంటి సంపత్, 10వ వార్డు అభ్యర్థి మల్లెల సరితా శ్రీకాంత్, 8వ వార్డు అభ్యర్థి పాము అనితా కు మద్దతుగా బుధవారం రోజున ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికీ తిరిగి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ.. ఆలేరు పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్య మని, అందుకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఆలేరు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పూర్తవుతుందని త్వరలోనే ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఆలేరు మున్సిపల్ లో కాంగ్రెస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే కొత్త మున్సిపల్ భవనం పాత ఆఫీస్ ఎక్కడైతే ఉందో అక్కడే కొత్త భవనాన్ని నిర్మించుకుందామని అన్నారు ఆలేరు ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తానే స్వయంగా తీస్కుంటానని తెలిపారు. 1వ వార్డు 10వ వార్డు 11వ 8వ వార్డు అభ్యర్థులను గెలిపించాలని బుధవారం ప్రచారం పాల్గొన్నాడు అయిలయ్య.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,టౌన్ అధ్య క్షుడు ఎజాజ్,మండల అధ్యక్షులు కొండరాజు, సాగర్ రెడ్డి, వెంకటేశ్వరాజు,మాజీ ఎంపీపీలు అశోక్,చీర శ్రీశైలం,మాజీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పర్రె రమేష్, కర్రే అజయ్ పాల్గొన్నారు.



## మహిళా సంఘం భవనానికి ముగ్గు

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని ఉండ్రుగొండ గ్రామ పంచాయితీ పరిధిలోని వివఓ మహిళా సంఘం భవనానికి బుధవారం పంచాయితీ రాజ్ ఏఈ రాహుల్ ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఉపసర్పంచ్ పల్లేటి వీరమ్మ వెంకన్న, కార్యదర్శి రామకోటి, వార్డు సభ్యులు పల్లేటి విజయ్, దాసరి లింగయ్య, మేడబోయిన విజయ, కాంపాటి నాగరాజు, పల్లేటి సావిత్రి సుధీర్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని సుంకిశాల గ్రామం లో విద్యుత్ సమస్యలు గుర్తించి సర్పంచ్ కలకొండ దుర్గయ్య గ్రామంలోని ఇండ్ల మీదుగా విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నాయి వీధుల్లో అక్కడక్కడ, కరెంటు స్తంభాలు నాటాలని బుధవారం మండల విద్యుత్ శాఖ అధికారి సుదర్శన్ రెడ్డిని గ్రామానికి పిలిపించి గ్రామ విద్యుత్ సమస్యలు, ఓల్టేజ్ సమస్య ను, పరిష్కరించాలని వివరించారు. విద్యుత్ అధికారి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిశీలించారు, కొత్త కరెంటు స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు, సిఫ్టింగ్ చేసి, ఇండ్ల మీదగా ఉన్న వైర్లను తొలగించి, ఓల్టేజ్ సమస్య రాకుండా అతి త్వరలో ఎ ఇ , పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఉప సర్పంచ్ మద్ది రజిత వెంకటేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని పాలెంగ్రామంలోపశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం గోపాలమిత్ర పశు వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించినారు. దూడలకు నట్టల నివారణ మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఆగ్రామ సర్పంచ్ నోములకృష్ణవేణి గోవిందరాజు, ఉప సర్పంచ్ కల్లేపల్లి విజయ్ పాల్గొన్నారు.

## కొమ్మాలలో హెల్త్, న్యూట్రిషన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని కొమ్మాల గ్రామంలో హెల్త్, న్యూట్రిషన్, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య శాఖ, మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు, ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, ఉపసర్పంచ్ గడ్డం ఉమ, వర్షిత పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వెన్న దంపతులు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట పట్టణానికి చెందిన వెన్న కవిత శ్రీనివాస్ రెడ్డి, గుండు స్వరూప్ రెడ్డి వారితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్‌లో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమన్నారు. ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదల రంగారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వీరేందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ లో గెలుపు మాదే!



**ప్రజా పక్షం/ హాలియా:** హాలియా మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపాలిటీని సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎన్నికల పరిశీలకుడు తిప్పన విజయసింహారెడ్డి లు అన్నారు. బుధవారం 7వ వార్డుకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కర్ల నర్సిరెడ్డి, చిట్టిపోలు నాగార్జున మరికొంత మంది నాయకులు నోముల భగత్, తిప్పన విజయసింహారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి పార్టీ కండువా కప్పుకున్నారు. మొదటి నుంచి హాలియాలోని ఏడో వార్డు రాజకీయంగా రక్తి కట్టిస్తూనే ఉంది. ఈ వార్డు ఇరు పార్టీలకు ప్రతిష్టాత్మకంగానే మారింది. అయితే ఈ వార్డులో తాను కూడా పోటీ చేస్తానని కాంగ్రెస్ నాయకుడు కర్ల నర్సిరెడ్డి నామినేషన్ కూడా వేశారు. అయితే ఈ వార్డును కాంగ్రెస్ పార్టీ నుంచి చింతల చంద్రారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో కర్ల నర్సిరెడ్డి నామినేషన్ ఉపసంహరణ అనివార్యమైంది. దీంతో నామినేషన్ ను ఉపసంహరణ చేసుకున్న కర్ల నర్సిరెడ్డి 24 గంటలు తిరిగేలోపే పార్టీ కండువా మార్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నాయకులు నోముల భగత్, తిప్పన విజయసింహారెడ్డిలు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏడవ వార్డు అభ్యర్థి చిట్టిపోలు శ్రీను ఆధ్వర్యంలో కర్ల నర్సిరెడ్డికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రిక్కల ఇంద్రసేనారెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, సుందర్ రెడ్డి, పొదిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చిత్రం చెప్పిన కథ..



**ఓటర్ల ప్రశ్నావళి... అభ్యర్థుల తికమక కేళి...!**

**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఓటర్ మహాశయుల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలు వారిని బెంబేలెత్తిస్తున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అభ్యర్థులు వారికి కేటాయించిన వార్డుల్లో ప్రచారాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఓట్లు అడిగేందుకు ఓటర్ల దగ్గరికి వెళ్తున్న అభ్యర్థులకు వారి నుంచి ఎదురవుతున్న ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితుల్లో నవ్వుతూ మాట్లాడుకుంటూ వెళ్తున్నారు. ఊహాజనితమైన ఈ సంభాషణ ఇలా జరిగింది.. అమ్మ ఈ వార్డులో మేము పోటీ చేస్తున్నాం.. ఈ సారికి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపించండి... ఈ వార్డులో నెలకొన్న సమస్యలని తీరుస్తామంటూ ఓటర్లను ఓటు అడుగుతున్నారు... దీనికి ఓటర్ నుంచి అయ్యా! మా వార్డులో నెలకొన్న సమస్యల్ని పలుమార్లు సంబంధిత సభ్యులకు చెప్పాం. కానీ అవి కార్యరూపం దాల్చడం లేదు. అప్పుడు వారు కూడా ఇదే చెప్పారు... తిరిగి అవే ఎలక్షన్స్ మళ్లీ రావడంతో ఇప్పుడు మీరు కూడా వారు చెప్పిందే చెబుతున్నారు. కానీ మా సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు. ఎందుకు చెప్పండి... అని నవ్వుతూ అడిగిన ఆ ఓటర్ ప్రశ్నకు? ఏం సమాధానం చెప్పాలో తెలియని అభ్యర్థులు కాస్త నవ్వుతూ ... ఈ సారి అలా జరగదమ్మ... అంటూ వెళ్ళిపోవాల్సిన పరిస్థితి. ప్రతి వార్డులోను ఇలాంటి సంభాషణలే ఎదురవుతున్నాయంటూ కొందరు అభ్యర్థులు తమ తోటి అభ్యర్థులతో చెబుతూ సరదాగా నవ్వుకుంటున్న తీరు ఈ చిత్రంలో కనిపించింది. ఈసరదా సంభాషణ ఊహించి రాసిందే. పాఠకులు చదివి కాసేపు మీరు కూడా నవ్వుకుంటారు కదూ.

# 16వ వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభం




**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఈ ప్రాంత ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే దశాబ్దాలుగా ఇక్కడ ఉన్న పరిష్కారం కాని సమస్యగా ఉన్న 33/11 కెవి విద్యుత్ వైర్లను తొలగించడమే కాక, సిసిరోడ్లు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలను విస్తృతంగా కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని తెలిపారు. 16వ వార్డు నుండి బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సామాన్య వ్యక్తి అని, ప్రజలకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా ఆపద సమయంలో ఆదుకునే మంచి నాయకుడు అతనికి వార్డు ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు షేక్ నయీం, ఆ ప్రాంత బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్యానికి, నోటుకు ఓటు అమ్ముకోవద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మద్యానికి, నోటుకు ఓటు అమ్ముకోవద్దని ఎన్నికలను రిటైల్, హోల్సేల్ అమ్మకాలుగా మార్చిన రాజకీయ పార్టీలను నిలదీయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక సభ్యులు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జై భారత్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదికల ఆధ్వర్యంలో నోట్లకి, మద్యానికి ఓటు అమ్ముకోవద్దని ప్రచార కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండు వెంకన్న, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు వెంపటి ఆనందరాము మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం, ధన ప్రభావం వల్ల ఎన్నికల వ్యవస్థ కలుషితమైందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల మధు, నోసిన కోటయ్య, చామకూరి నర్సయ్య, బుద్ధ సత్యనారాయణ, యాతాకుల సునీల్, కక్కిరేణి మోహన్, శ్రీను పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకే ముసుగా?



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి అమలు పేరుతో మున్సిపల్ అధికారులు చేసిన అవివేకపు చర్య తీవ్ర విమర్శలకు దారితీసింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల విగ్రహాలకు మాత్రమే ముసుగులు వేయాల్సి ఉండగా, నందికొండ మున్సిపాలిటీ లోని స్థానిక హిల్ కాలనీ బస్టాండ్ లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికే ముసుగు వేయడం పట్టణంలో తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది.అంబేద్కర్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు కాదని, దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహనీయుడని తెలిసీ కూడా ఆయన విగ్రహాన్ని రాజకీయ నేతల సరసన చేర్చి కప్పేయడం అధికారుల ఇంగితజ్ఞాన లోపాన్ని స్పష్టంగా చూపించిందని ప్రజలు మండిపడ్డారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో అంబేద్కర్ అభిమానులు, సామాజిక సంఘాలు తీవ్రంగా స్పందించాయి.

## ఇంటింటి ప్రచారంలో పయర్ల బాబురావు



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పయర్ల బాబురావు విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాబురావు బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకొని, హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని బాబురావుకు మద్దతు తెలుపుతున్నారు. వార్డులో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోందని పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్ఐ ఈ శిక్షణలో గుండాల మండల ఉపాధ్యాయుడు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారంపురం గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు కొల్లాలపుడి రాజ్‌కుమార్ బెంగళూరులో రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్‌లో 30 రోజులు నిర్వహించబోయే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ సిఈఎల్‌టి శిక్షణకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి 50 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణకు ఎంపికయ్యారని ఫిబ్రవరి 5 నుండి మార్చి 6 వరకు ఈ శిక్షణ ఉంటుందని విద్యాధికారి తెలిపారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని హైకోర్టు ప్రాక్టీస్ న్యాయవాది మచ్చ అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఓ న్యాయవాది అనుమానాస్పద రీతిలో మరణించిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, తమ రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల కోర్టు న్యాయవాది స్వప్నకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

## వృత్తి ధర్మం, మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్



**ప్రజాపక్షం/కోదాడ:** ఓ మహిళ పొగొట్టుకున్న పరుసును మహిళకు అందజేసి వృత్తి ధర్మం, మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ వినోద్‌ను పలువురు అభినందనలు తెలుపుతున్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పోలీస్ పెట్రోల్ బంకు వద్ద ఓ మహిళ పరుసు పొగొట్టుకోవడంతో ఆ సమయంలో బంకులోకి పెట్రోల్ పోయించేందుకు వచ్చిన కానిస్టేబుల్ వినోద్ ఆ పరుసు తెరిచి చూడగా అందులో రూ.20వేల రూపాయలు, ఎటిఎం కార్డులు ఉండటంతో స్పందిచిన ఆయన గుర్తింపు కార్డుల ఆధారంగా మహిళను గుర్తించారు. పెట్రోల్ బంకు ఇన్‌ఛార్జి అధికారి ఆర్ఎ ఐ సాయిరాం అదేశాల మేరకు పొగొట్టుకున్న పర్సును మహిళకు అందజేశారు. విధుల నిర్వహణలో వృత్తి ధర్మం, మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ వినోద్‌ను స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు అభినందించారు.

## రూ.16వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** పొదుపు సంఘాల్లో పనిచేస్తున్న విబికె లకు కనీస వేతనం 16వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు, మండల సిపిఎం నాయకులు షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. ఈనెల 12న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. వీరబాబు, కరుణాకర్, నర్సయ్య, సుజాత, పద్మ, లక్ష్మి, వెంకటమ్మ, సాలమ్మ, విజయలక్ష్మి, రాములమ్మ, లక్ష్మి, నిర్మల, కాంతమ్మ పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంతో మేలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారంతో ఆరోగ్యపరంగా మేలు కలుగుతుందని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటి సమావేశంలో గర్భిణీ మహిళలు, బాలింతలకు పోషకాహారాన్ని ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. పుష్పలత, సుధాకర్, తవిటి శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, ముచ్చపోతుల సరిత రామకృష్ణ, శైలజ పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో నేల, వాతావరణంలోని మిత్ర పురుగులను పరిరక్షించుకోవచ్చు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలసారం పెంచడానికి, పశువుల ఎరువుల ప్రాముఖ్యత, వర్మి కంపోస్టు తయారీ వర్మివాస్ తయారీ, పండటకు వాడే విధానం అజోల్లా పెంచే విధానంపై కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ రైతులకు వివరించారు. బుధవారం ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖీల రెండవ రోజు శిక్షణలో భాగంగా రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను సర్టిఫికేషన్ ఏ విధంగా చేసుకోవాలి, మార్కెటింగ్ చేసే పద్దతులపై రైతులకు వివరించారు. పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్స్ వివరించారు. పత్తి, కంది, మిర్చి కూరగాయల పంటలతో తొలి దశలో అశించే రసం పీల్చే పురుగులకు మూడు




రంగుల జిగురు అట్టలను అమర్చుకోవడం, 1500 పిపిఎం వేప నూనె పిచికారి చేయడం, రెక్కల పురుగుల యాజమాన్యానికి ఎకరానికి 4 లింగకర్షక బుట్టలను అమర్చుకోవాలని, పొలంలో ఎకరానికి ఒక సొలార్ దీపపు ఎర గురించి తెలిపారు. డిపిడి ఎటిఎంఎ జి.నివేదిత, వ్యవసాయ అధికారులు మల్లారెడ్డి, భువనేశ్వరి, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని చీదెళ్ళ గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర అంగరంగ వైభవంగా సాగుతుంది. జాతర సందర్భంగా బుధవారం మండలంలోని చెట్లముకుందాపురం గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్, ఉపసర్పంచ్ రాంపంగు భవానిశ్రీనివాస్ పర్యవేక్షణలో దేవాలయ కమిటి వారు దేవతల విగ్రహాలను ఊరేగింపు, ప్రభ బండ్లతో మహిళా కోలాట బృందాలతో పురవీధుల్లో ఊరేగించారు. ప్రజలు దేవుళ్ళను దర్శించుకునేందుకు పెద్దఎత్తున హాజరయ్యారు. జాతరలో రాష్ట్రస్థాయి కోలాట పోటీలు, ట్రాక్టర్స్ రివర్స్, కబడ్డీ, నెల్లూరి వారి ఆధ్వర్యంలో డి జోడి వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్, గోపి మెగా ఇవెంట్స్, నర్సరావుపేట లైటింగ్ ప్రభ స్టేజీ ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీదెళ్ళ గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కీర్తి యలమంచయ్య, కొండకొంది గోవిందరావు, మోదాల వెంకటేశ్వర్లు, అనంతుల సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి నృసింహ స్వామి రథోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన మంగళవారం అర్థరాత్రి జరిగిన రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామి అమ్మవార్లను రథంలో పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు రథాన్ని లాగుతుండగా పురవీధుల్లో స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. భారీగా హాజరైన భక్తులకు ఎలాంటి ట్రాఫిక్, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా నాగారం సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు ఈట సైదులు, చిరంజీవి, గుత్తా వెంకటరెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు, దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణమూర్తి, మంచాల లలితా రాంమూర్తి, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, ధర్మకర్తలు జెరుపోతుల సోమయ్య, బీరెల్లి శ్రీధర్ రెడ్డి, ఆకుల సోమయ్య పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి సందర్శనలు దోహదపడతాయని ఎన్జీ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశా ల రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో బుధవారం డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆర్జాల బావి ప్రాంతంలో నెలకొల్పబడిన నిధి పివిసి పైపుల తయారీ పరిశ్రమను సందర్శించారు. ఈ క్షేత్రపర్యటనలో భాగంగా విద్యార్థులు పైపుల తయారీలో ఉన్న వివిధ దశలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు రెసిన్ ఇతర రసాయనాలను ఏ నిష్పత్తిలో కలుపుతారో పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూఈ పర్యటన విద్యార్థులకు ఎంతో విజ్ఞానదాయకంగా ఉందని, పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి సందర్శనలు దోహదపడతాయని అన్నారు.రసాయనశాస్త్ర విభాగం అధ్యక్షులు డా. అంతటి శ్రీనివాస్ మాట్లాడుతూతరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంతపరమైన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే లక్ష్యంతో ఈ పర్యటనను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్, డా. బి. వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండలం కాసరబాద గ్రామానికి చెందిన పంతం మల్లయ్య కుమారుడు పంతం నాగరాజు (34) అను అవివాహితుడు జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన తన బావ అయిన బొర్ర నాగరాజు వద్ద గత రెండు సంవత్సరాలుగా ఉంటూ గ్రామానికి చెందిన పలువురి రైతుల వద్ద పొలంను కౌలుకు తీసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ మోటర్ వద్ద పశువులు వైర్లు తెంపడంతో వాటిని సరిచేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తికి పంపించారు.

## చండూరు మున్సిపల్ పీఠం బిఆర్ఎస్‌దే



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మునుగోడు నియోజకవర్గ, చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి శూన్యం అని మునుగోడు మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన చండూరు మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులు బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్నాయని అందుకే రెండు ఎక్స ఆఫీసీయో ఓట్లు చండూరులో పెట్టుకున్నారని అన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని ఒకటో వార్డు, మూడో వార్డు లో వివిధ పార్టీల కు చెందిన60 మంది నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్ గౌడ్, గోపిడి వెంకట్ రెడ్డి, చొప్పరి దశరథ,సామ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



**ప్రజాపక్షం/హాలియా:** మారేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కి జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని రథోత్సవం గ్రామంలోని పురవీధుల్లో జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామంలో స్వామి రథోత్సవాన్ని కన్నుల పండుగగా ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాగ్నిక స్వాములు కృష్ణ చైతన్య బృందం, ఎస్ బి శేషాచార్యులు, గ్రామ సర్పంచ్ వడ్డగోని సరస్వతీ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ గండికోట సతీష్, ఆలయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ తిరుమల వెంకటాచార్యులు, మెండ కొండలు, గాడద శ్రీకాంత్, మట్టపల్లి వెంకన్న, గడద సీనయ్య, పెరుమాళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆస్గర్‌ను పరామర్శించిన దైద

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోనిబాబా సాహెబ్ గూడెంకు చెందిన ఎమ్‌డీ ఆస్గర్ (తాపీ మేస్త్రి) ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ యాదవ్, నాగయ్య, సుధాకర్, సైదులు, వినయ్, రాజశేఖర్, సతీష్, మహేష్, నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.




## అభ్యర్థులకు ఎన్నికల వ్యయంపై అవగాహన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మరికొన్ని రోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు ఎన్నికల వ్యయంపై ఎన్నికల అధికారులు పోలింగ్ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2వ సాధారణ పురపాలక ఎన్నికలు 2026 కు సంబందించి బుధవారం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికలలో పోటీచేయుకున్న అభ్యర్థులు పాల్గొని అధికారులు చెప్పే సూచనలు విన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ సహాయ ఎన్నికల అధికారి అంజన్ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, మేనేజర్ నిర్మల సి.అసిస్టెంట్లు ఎన్నికల ఆడిట్ అబ్జర్వర్లు విక్రమ్ కుమార్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తా



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ కార్పొరేట్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే పదవ డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నందికొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్లో బిఆర్ఎస్ బలపరిచిన నందికొండ శ్రీనివాస్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంత నాగరాజు, గో న హనుమంతరావు, జూపల్లిసైదులు, పోలేపల్లి శంకర్, రామేశ్వరి, అయిత రాజు మంగమ్మ, నందికొండ సైదులు, బొడ్డ శ్రీనివాసు, జ్యోతి, శోభ,కళ్యాణి,రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వార్డును అభివృద్ధి పరుస్తా



ప్రజాపక్షం/చండూరు: చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోడి శ్రీనివాసులు వార్డు ప్రజలకు హామీ ఇస్తున్నారు.బుధవారం చండూరు మున్సిపాలిటీలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడి శ్రీనివాసులు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం నిర్వహిస్తూ ,చెయ్యి గుర్తుపై ఓటు వేసి 6 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడి శ్రీనివాసులు గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.ఈప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్న సైదులు, సందడి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత ప్రతిభ

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన 2వ ఎడిషన్ సీఎం కప్ క్రీడా పోటీల్లో కేతేపల్లి మండల యువత సత్తా చాటింది. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో కేతేపల్లి క్రీడాకారులు ప్రథమ స్థానాల్లో నిలిచారు.క్రీడల్లో నిరంతరం ముందుంటూ మండలానికి మంచి పేరు తెస్తున్నారని అభినందనలు వెల్లువెత్తాయి.

# 'ఉపాధి'లో చేపట్టు పనులను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఉపాధి హామీ పథకంలో చేపట్టు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని విసి హాల్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే వివిధ పనుల పురోగతిపై ఏపిడిలు, ఈసిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ శక్తి, జన్ భాగిదారి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయితీని గుర్తించి, మార్గదర్శకాల ప్రకారం నీటి సంరక్షణకు సంబంధించిన 20 రకాల పనులను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని ఆదేశించారు. బోర్‌వెల్ రీచార్జ్, డెఫంక్ట్ బోర్‌వెల్, ఇంజెక్షన్ వెల్, రూఫ్‌టాప్ వాటర్, హార్వెస్టింగ్ స్ట్రక్చర్, రీచార్జ్ షాఫ్ట్, రీచార్జ్ గుంత, సోక్ పిట్, తెరిచి ఉన్న బావి రీచార్జ్, డగ్‌వెల్ కాంటూర్ ట్రెంచ్, గల్లి ప్లగ్, నాలాబండ్, గేబియన్ (వైర్ మెష్‌తో రాళ్ళు కట్టడం), చెక్‌డ్యామ్, భూగర్భ అడ్డుకట్ట (సబ్ సర్ఫేస్ డైక్ ఎస్ఎస్‌డి) గ్రామ చెరువు, పర్కొలేషన్ చెరువు, ట్యాంక్ చెరువు, బెంచ్ టెర్రేసింగ్, ఏదైనా వినూత్నమైన తక్కువ ఖర్చుతో కూడిన నమూనా, ఇతరులు గుర్తించబడిన పనులు ప్రధానంగా వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల రీచార్జ్, సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, వాటర్‌షెడ్ అభివృద్ధి పనులు ఈ పనుల ద్వారా నీటి లభ్యతను పెంపొందించడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మహిళా శక్తి ఉపాధి భరోసా (6) రకాల పనులు గుర్తించాలని, గ్రామ పంచాయితీ వనమహోత్సవం నర్సరీ 2025 26లో బ్యాగ్స్‌లలో మట్టిని నింపి విత్తనములు నాటడం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్‌డిఏ పిడి శిరీష, తుంగతుర్తి ఎంపిడిఓ శేషకుమార్, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరిక్షాన్ని నడిపేది కూడా ఆడపిల్లలే



ప్రజాపక్షం/మర్రిగూడ : మండల కేంద్రంలోని కస్తూరిబా,జిల్లా పరిషత్ పాఠశాలలో పిఆర్‌ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పదవ తరగతి కాంపిటేషన్ పుస్తకాలు బుధవారం చందూరు ఆర్డీవో చేతుల మీదుగా అందించారు.ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు వంటగదికే పరిమితం చేసిన సమాజంలో నేడు అదే ఆడపిల్లలు ఆకాశాన్ని దాటి అంతరిక్షాన్ని నడిపిస్తున్నారని అన్నారు.చదువు,శాస్త్రము,సాంకేతిక రంగాలలో తమ సత్తా చాటుతూ మహిళలు అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తున్నారని రాకెట్ ప్రయోగాల నుంచి ఉపగ్రహాల నియంత్రణ వరకు ప్రతి దశలో మహిళా శాస్త్రవేత్తలు ముందుండి నడిపిస్తున్నారని గుర్తు చేశారు.దీనిలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ 40 మంది విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ పొందురంగారావు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్,ఎంపీడీవో,సిఐ మున్నయ్య, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాది స్వప్న దారుణ హత్యను ఖండిస్తున్నాం

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే

ఆమోదించి,అమలు చేయాలి: ఆదిరెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్నను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో అత్యంత పాశవికంగా, అమానుషంగా హత మార్చడాన్ని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎఎల్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆదిరెడ్డి తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థకు అంకిత భావంతో సేవలందిస్తున్న ఒక మహిళా న్యాయవాదిపై ఈ విధమైన హింస జరగడం అత్యంత బాధాకరమని ఇది నాగరిక సమాజాన్ని తలదించుకునేలా చేస్తోందని. దీన్ని కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా,సమస్త న్యాయవాద వృత్తిపై జరిగిన దాడిగా ఐఏఎల్ భావిస్తున్నదని.స్వప్న మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. స్వప్న కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హత్యను ఖండించిన వారిలో ఐఏఎల్ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు,గుండె వెంకటేశ్వర్లు,జి.జవహర్లాల్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి, ఆవుల ప్రేమ్ సుందర్,బరిగెల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# సిఎం సభ గ్రాండ్ సక్సెస్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజాపాలన ప్రగతి బాట పేరుతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం నిర్వహించిన భారీ సభకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. సుమారు 50వేల మందికి పైగా సభకు వచ్చారని అధికారులు అంచనా వేశారు. కనివిని ఎరుగని రీతిలో ఈసభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావడం విశేషం. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సభకు హాజరైన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్‌నాయక్, హనుమంతరావు, ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, ఎంపీ రఘువీర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే



మందుల సామ్యేలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, జిల్లా ఇన్‌చార్జి అద్లూరి లక్ష్మణ్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, టూరిజం చైర్మన్ రమేష్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, పగిడి రామలింగం, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, తలకొప్పుల సైదులు, గాయం ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులను ఖండించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డు సీపీఎం, బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆయనతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని వారి అవసరాలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్‌తో సీపీఎం కలిసి ఎన్నికల్లో నిలబడిందని, ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేయనున్నట్లు తెలిపారు. 17వ వార్డు నుంచి పోటీ చేస్తున్న మధులత పోరాటాల కుటుంబం నుంచి వచ్చిందని ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లు గౌతంరెడ్డి, జగదీశ్చంద్ర, మంగారెడ్డి, వరలక్ష్మీ , రమేష్, వంశీరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రవణ్‌రెడ్డి, లింగారెడ్డి, నారాయణరెడ్డి, సత్యనారయణ, వాసు, సురేష్‌లు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి కానూరి బాలకృష్ణమోహన్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రి సభను ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా తమ పార్టీ నాయకులు, అభ్యర్థులను నిర్బంధించారో స్థానిక డీఎస్పీ సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ వారు ప్రచారం సాగిస్తుండగా బీజేపీ వారిని కట్టడి చేయాలని చూడడం చట్ట వ్యతిరేకమన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కర్నాటి ప్రభాకర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బంటు సైదులు, ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, మైనార్టీ నాయకులు బాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణపై అవగాహన




ప్రజాపక్షం/నార్కట్ పల్లి : నార్కట్ పల్లి మండలం పరిధిలోని కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవమును నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా పట్టణంలో క్యాన్సర్ నివారణ అవగాహన పై మెడికల్ విద్యార్థులు, సిబ్బంది తో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు క్యాన్సర్ మహమ్మారి నివారణ పై మాట్లాడుతూ చిన్న గడ్డలు వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నివారణ అవగాహన పై కరపత్రాలను ఆవిష్కరించి,అవగాహన సదస్సును స్థానిక బస్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డైరెక్టర్ లూథర్,కాలేజీ ప్రిన్సిపాల్ బాబా సాహెబ్,మెడికల్ సూపరింటెండెంట్ రమ మోహన్,మెడికల్ అడ్మినిస్ట్రేషన్ రంగారావు పాల్గొన్నారు.

## వినూత్నంగా ఫిట్నెస్

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం విద్యార్థుల కోసం వినూత్నమైన ఫిట్నెస్ కార్యక్రమంగా జుంబా ఫిట్నెస్ డాన్స్ ను ఉపాధ్యాయులు నిర్వహించారు.ప్రతిరోజూ పాఠశాలలో బోధనఅభ్యసన ప్రక్రియలో నిరంతరంగా పాల్గొనే విద్యార్థులకు కొంత విరామం కల్పిస్తూ, ఉల్లాసభరితమైన మరియు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో సుమారు 30 నిమిషాల పాటు ఈ ఫిట్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఫిట్నెస్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరావు, వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్,నగేష్,ఫరంగి,సికిందర్,గిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్‌గా గెలవాలని తిరుమలలో పూజలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ 2వ వార్డు యువత, కొండమడుగు భాను మిత్రులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న కొండమడుగు ఎల్లస్వామికి ప్రజల ఆశీస్సులు, దేవుడి దీవెనలు ఉండాలని యువత అభిలాషించారు.

## భారీ మెజారిటీతో విజయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ప్రజల సంపూర్ణ మద్దతు ఆశీర్వాదంతో భారీ ఆధిక్యంలో విజయం సాధిస్తానని పోచంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్న అనిత నరసింహ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలలో భాగంగా ఆయన ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వార్డు సమస్యలు అడిగి తెలుసుకుని గెలిచిన తర్వాత తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తానని నిరంతరం ప్రజలతోనే మమేకమై అందుబాటులో ఉంటానని భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు పగిళ్ల రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## త్రిబుల్ ఆర్ బాధితుల అరెస్టు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో మర్రిగూడ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణకు వ్యతిరేకిస్తున్న బాధితులు సీఎం సభకు వెళ్లి నిరసన తెలిపే అవకాశం ఉందన్న సమాచారంతో వివిధ గ్రామాలకు చెందిన రైతు బాధితులను బుధవారం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడంతో బాధితులు పోలీసుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గృహాలకు ఫ్రీగా విద్యుత్ కనెక్షన్లు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రాష్ట్రంలోని గృహాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్లను ఉచితంగా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ చేసిన సిఫార్సును ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇళ్లకు కనెక్షన్ ఏర్పాటు చేయడానికి అవసరమైన విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలకు అయ్యే ఖర్చును వినియోగదారుడి నుంచి వసూలు చేసేవారు.ఇప్పుడిది ఉచితంగా అందుతుంది. ఈ సౌకర్యం పారిశ్రామిక రంగానికి వర్తించదు.

# మున్సిపాలిటీలో ప్రజా పాలనకే జైకొడుతున్నారు

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మునిసిపాలిటీలో ప్రచారంలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలందరూ ప్రజాపాలనకే జై కొడుతున్నారని అన్ని కౌన్సిలర్లతో సహా చైర్మన్లు విజయ ఢంకా మోగిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పోచంపల్లి మున్సిపాలిటీలోని ఒకటి రెండు మూడు నాలుగు ఐదో వార్డులలో రోడ్డు షో నిర్వహించారు. ముక్తాపూర్ గ్రామంలోని దాదాపు 600 మంది పైగా ఓటర్లు బ్రహ్మరథం పట్టారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు ఒకటో వార్డు గుండ్ల నవనీత వేణు, రెండో వార్డు కొండమడుగు ఎల్ల స్వామి,



మూడో వార్ డు రావుల జంగయ్య, నాలుగో వార్డు నల్ల నాగేశ్వర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ చైర్మన్ 12వ వార్డు అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు టౌన్ అధ్యక్షులు భారత లవకుశ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# శారాజీపేట గ్రామంలో ఆవుపై పులి దాడి

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**డిఎఫ్ఓ బాబ్జి రావు,యాదగిరిగుట్ట డిఎస్పి శ్రీనివాస నాయుడు**

**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండలం శారాజిపేట గ్రామం లో పులి సంచారం కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన దూడల శ్రీధర్ కు చెందిన పాడి ఆవు పై పులి దాడి చేసి చంపేసింది. ఆవు మెడను కొరికి రక్తం తాగి వెళ్ళిపోయింది ఆవు పై పులి దాడి తో గ్రామ రైతులు పరిసర ప్రాంత గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కొద్ది రోజులుగా యాదాద్రి జిల్లాలో పులి వరుసగా పశువుల పై దాడులు చేస్తూ ఫారెస్ట్ అధికారులకు సవాల్ విసురుతుంది పులి ని పట్టుకునే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. ఇక నైనా ఫారెస్ట్ అధికారులు చాకచక్యంగా వ్యవహరించి పులిని బంధించి పశువుల ప్రాణాలను కాపాడాలని రైతులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు పులి దాడిచేసిన ఆవు మృత దేహం వద్దకు వెళ్లి ఆవు పై పడిన పులి గాట్లను పాద ముద్రలను పరిశీలించి దాడి చేసింది పులే నని నిర్ధారించారు. అనంతరం పులి దాడి చేసిన పరిసరాలను గమనించి వరి పొలం గట్ల పై పడిన పులి నడిచిన పాదముద్రల ఆధారం గా ఎటువైపు వెళ్లిందో నని చూసారు కొద్దీ దూరం వరకు ఉన్న పాద ముద్రలు తర్వాత కనిపించక పోవడం తో పులి ఎటు



వైపు వెళ్లిందో తేల్చలేక పోయారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు తగు సూచనలు చేసారు చీకటి పడే వరకు బావుల వద్ద ఉండవద్దని, పొలాలకు, అటవీ ప్రాంతాల సమీపానికి వెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లడం మంచిదని పశువులను రాత్రి వేళల్లో బావుల వద్ద కాకుండా ఇంటివద్ద కానీ సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని. పులి ఎదురైనా కనబడిన , అరుపులు కేకలు బాణా సంచా, నిప్పు పెట్టుట వంటివి చేయ్యొద్దని పులి కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు గాని, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో డీఎఫ్వా బాబ్జి రావు (ఫ్లయింగ్ స్క్వాడ్) ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్, లో యాదగిరిగుట్ట డీఎస్పి శ్రీనివాస నాయుడు, ఆలేరు సీఐ యాలాద్రి,అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని బోనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల చైర్మన్ సందిగారి బసవయ్య అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 11,12, 13 తేదీల్లో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు, విద్యుత్తు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి రవీందర్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మగాని బసవయ్య గౌడ్, మాజీ చైర్మన్ ఎర్రబాత్ శ్రీనివాస్, ఆల్వా వీరారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి గోలి నరేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/త్రిపురారం:** పశుసంపదను పరిరక్షించుకునేందుకు వాటికి వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను అంజనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శశికళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం మండలంలో రాగడప గ్రామంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ షేఫియా బేగంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధులను గుర్తించి వాటిని అరికట్టి పశువులను కాపాడుకోవాలన్నారు.52



గేదెలకు వివిధ రకాల వ్యాధులను గుర్తించి అలాగే 38 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకొండ వెంకటేశ్వర్లు గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి అమర్ సింగ్ ప్రభాకర్ రైతులు పాల్గొన్నారు.



## భారీ మెజారిటీతో గెల్పించాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరిలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 12 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్, 10 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి నరేష్. 13 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రాల సంతోష శ్రీనివాస్. 29 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి మంజూల వెంకటేశ్వర్లు, 19 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాకూరి ప్రకాష్ సువర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గొన్నారు.

## కోతుల సమస్యపై శాశ్వత నియంత్రణకు చర్యలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కొనసాగుతున్నాయని,తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.బుధవారం తుర్కపల్లి గ్రామంలో ఇప్పటికే సుమారు300 కోతుల పైగా పట్టించి మెదక్ జిల్లా నర్సాపూర్ అడవుల్లో విడిచినట్లు,తుర్కపల్లి ఏర్పాటు చేసిన బోనులో కొన్ని కోతులు చిక్కాయని కోతులు పట్టే వారు తెలిపారు.సంఘటనా స్థలానికి చేరుకున్న అయోధ్య రెడ్డి బోనులో పడిన కోతులను పరిశీలించి, ఇంకా మిగిలిన కోతులను ఏ విధంగా సురక్షితంగా పట్టుకోవాలనే విషయంపై కోతులను పట్టే సిబ్బందికి అవసరమైన సూచనలు, మార్గనిర్దేశం చేశారు.కోతుల వల్ల పంటలు, ఇళ్లపై తిరుగుతూ దాడులు జరుగుతుండటంతో గ్రామస్తుల్లో నెలకొన్న ఆందోళనను తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సర్పంచ్ సోమల్ల, వెంకటేష్, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## చదువే కాదు క్రమశిక్షణ కూడా ముఖ్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** చదువే కాదు, చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యమేనని, మాదాపూర్ సర్పంచ్ సీత రాజు యాదవ్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులో వెనుకంజలో ఉన్నారని ఉద్దేశంతో, గ్రామ సర్పంచ్ గా విద్యార్థులకు చదువు విలువ,క్రమశిక్షణ గురించి వివరించడం జరిగింది ని తెలిపారు. బుధవారం పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెదలాలని, రానున్న పదవ తరగతి పరీక్షలలో జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలతి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, గ్రామ పాలకవర్గ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## మహిళా సమాఖ్య నూతన భవనానికి భూమిపూజ

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్, కింద మంజూరైన రూ.10 లక్షలు ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య నూతన భవనానికి స్థానిక సర్పంచ్ పెరికేటి రమేష్ బుధవారం భూమి పూజ నిర్వహించారు,ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు కోసం ఈ భవనం ఎంతో అవసరమని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లేటి దీపిక వెంకటేష్,పంచాయతీ రాజ్ టెక్నికల్ ఆఫీసర్ శ్రావణ్ ,వార్డు మెంబర్లు,మహిళా సంఘం అధ్యక్షురాలు,పల్లేటి లక్ష్మమ్మ,వివోఎ వెంకటమ్మ,పల్లేటి ఆంజనేయులు,పెరికేటి జగన్ పాల్గొన్నారు.

## వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, యువజన విభాగం అధ్యక్షుడు చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో జరగుతున్న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ సందర్భంగా ముందస్తుగా మండల పరిధిలోని బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో గౌరికుంట తండా సర్పంచ్ రమావత్ దీప్‌లాల్, గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, తోటపల్లి వెంకటేష్, ఏరుకొండ చంద్రయ్య, నీలకంఠం గోపి ఉన్నారు.

## 6వ వార్డును ఆలేరులోనే మోడల్ వార్డుగా అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/ఆలేరు** : బిఆర్ఎస్ పార్టీతోనే మున్సిపాలిటీకి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బహదూర్పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ అన్నారు. మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు వడ్డెర బస్తీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ గెలుపు కోసం ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వట్టిపల్లి మొగిలి మల్లయ్య. మొరిగాడి వెంకటేష్ కుండే సంపత్.మాదాసు పిలిఫ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బురదలో వేసినట్టే



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు నియోజకవర్గంలో జరుగుతున్న రెండు మున్సిపాలిటీల (ఆలేరు, యాదగిరిగుట్ట) ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే బురదలో వేసినట్టే అని అన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు రాష్ట్రంలో ప్రజలంతా ప్రజపాలన ను కోరుకుంటున్నారని, రాష్ట్రం లో అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆలేరులో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నది కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాబట్టి ఆలేరు మున్సిపాలిటీలో అధికార పార్టీ కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బురదలో వేసినట్టేనని అన్నారు. ఆలేరులో 12 వార్డులకు 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు జోడిగా పంపితే ఆలేరు పట్టణాన్ని మోడ్రన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాడని తాను మాటిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్, బండ్రు శోభారాణి, మాజీ డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎజాజ్, నాయకులు కట్ట కొమ్ముల సాగర్ రెడ్డి, చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రోజు రోజుకూ క్యాన్సర్ కేసులు పెరుగుదల




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సమాజంలో రోజు రోజుకు క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ పెండెం వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఆరోగ్యపరిరక్షణ ఎంతో అవసరమన్నారు. అందుకోసం సమతుల ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం, నడక, ధ్యానం, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులు, మత్తు పానీయాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ అంశాలపై వైద్యాధికారులు, పారామెడికల్ సూపర్‌వైజర్ అధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఓరల్ (నోటి), బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్‌లను ప్రాథమిక దశలోనే గుర్తించి, పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల కోసం ఉన్నత వైద్య సేవలు అందించే కేంద్రాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ కేంద్రంలో 30 మందికి చికిత్స అందించబడిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 617 మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు.

క్యాన్సర్ వ్యాధిపట్ల విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ తిలక్‌నగర్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమూల్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, డిప్యూటి డిఈఎంఓ వి సంజీవరెడ్డి, ఎన్‌సిడి డిపిసి సాంబశివరావు, రవి, జ్యోతి, తులసమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు




**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకమన్నారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికి తగిన వనరులు, ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయన్నారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా విద్య, సామాజిక ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరునికి నిరంతర ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ విలువలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం, న్యాయం సాకారమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని, సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడతామని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించబోమని ప్రతిజ్ఞ చేశారు. దయ, సానుభూతితో సమాజంలోని ప్రతి ఒక్కరిని చూడడంతోపాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తమ గళాన్ని వినిపిస్తామని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ, న్యాయమైన, సామరస్యపూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ రాష్ట్రం, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఆర్‌డిఓ పిడి శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, ఎస్‌సి సంక్షేమ అధికారి దయానంద రాణి, డిటిఓ శంకర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



## లక్ష్యం వైపు గురి సాగాలి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ప్రజాపక్షం/నకిరేకల్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా పట్టుదలతో పోరాడాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'సీఎం కప్' క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని అందించడమే కాకుండా యువతలో స్నేహభావాన్ని పెంపొందించి ఆరోగ్యకరమైన దేహ దారుఢ్యాన్ని నిర్మిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, ఏకాగ్రత వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొళ్ల వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,ఎంపీడీవోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సిపిఐ పొత్తులో భాగంగా బుధవారం పట్టణంలోని రెండవ డివిజన్ కార్పొరేషన్ కాంగ్రెస్ అభ్యర్థి గురుజాల నరేందర్, 32వ డివిజన్లో కాంగ్రెస్ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అదేవిధంగా 42వ డివిజన్లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి పంపు సావిత్రిలా గెలుపు కోసం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, సిపిఐ నాయకులు వి. లెనిన్, విజయ రెడ్డి, వీరయ్యలు ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

## బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ధనంజన్



**ప్రజాపక్షం/నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా నాంపల్లి మండలానికి చెందిన పూదరి ధనంజన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూదరి ధనంజన్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం, తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం,రానున్న బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

## అమ్మనబోలు గొలన్ కొండ పరిసరాల్లో పులి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గతవారం రోజులుగా ఆలేరు నియోజక వర్గంలోని రాజపేట, తుర్కపల్లి పరిసర ప్రాంతాల అడవులలో హడ లెత్తించిన పెద్దపులి మంగళవారం రాత్రి శారాజీపేటలో ఆవుపై దాడి చంపగా, బుధవారం ఆలేరు మోటకొండూర్ మండలాల పరిసరాల గ్రామాలైన అమ్మనబోలు, గొలనుకొండ శివారులో పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్ళు కనిపిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోటకొండూర్ ఎస్ఐ అశోక్ తెలిపారు. ప్రజలు రాత్రి వేళలో ఆరు బయట తిరుగవద్దని, పశువులను ఇండ్ల దగ్గర కట్టేసు కోవాలని, ఎస్ఐ తెలిపారు. ఫారెస్ట్ అధికారులు గస్తీ నిర్వహిస్తున్నారన్నారు.